కాలం కథ

# లలిత కళలు

రేడియోలో హుషారైన సినిమా పాట వస్తోంది. బియ్యంలో రాళ్ళేరుతున్న స్రవంతి కాళ్ళూ, తలా పాటకు లయబద్ధంగా ఊగిస్తుండడం భర్త చైతన్య గమనించాడు.

రేడియో టక్కున ఆపేస్తూ అన్నాడు: "స్రవంతీ! నీకు డాన్సూ తెలుసూ! పాటలు పాడడమూ వచ్చూ—ఔనా?"

భర్తకేసి వింతగా చూసింది స్రవంతి.

పెళ్ళిచూపులనాడు డిగ్నిఫైడ్‌గా, కరుకుగా కనిపించిన ఈ మనిషేనా ఇలా మాట్లాడుతూంది? ఇతనికి ఏ లలిత కళల్లోనూ ఆసక్తీ ప్రవేశం లేనట్లేనని తను అంచనా వేసుకొంది. అలాగనే తెలిసిన విద్యలు ఇతని ఎదుట ప్రదర్శించడానికి జంకుతూ ఉంది పెళ్ళైన ఈ ఏడాదిగా.

మంచి పాటలు వింటూన్నప్పుడూ, స్నానం చేసేప్పుడూ, ఇతరత్రా ఏకాంతాల్లో తనకు తెలియకుండానే డాన్సూ, గళమూ పురి విప్పుతూంటే, వాటిని అణచుకోలేక ఎంత నతమతమౌతోందీ?

ఆమె మౌనం అర్థాంగీకారంగా ఎంచుకొని రేడియో ఆన్ చేసి 'చెల్లెలి కాపురం'లో 'చరణ కింకిణులు ఘల్లు ఘల్లుమన...' పాట వస్తూంటే అనుగుణంగా అభినయం చేయమన్నాడు చైతన్య.

జంకూగొంకూ ఆవతలికి నెట్టి చేసింది స్రవంతి.

తరువాత రేడియో కట్టేసి ఓ పాట పాడమన్నాడు. 'శంకరాభరణం'లో 'సామజ వరగమనా...' పాడింది స్రవంతి.

భార్యను మనఃస్ఫూరిగా అభినందిస్తూ అంతలోనే ట్రాక్ మార్చాడు చైతన్య. "మురళీధర్ భార్య కుట్టుపనులూ, ఫాన్సీ వస్తువుల అల్లికలూ అద్భుతంగా చేస్తుందని తెగ పోజులు కొడుతూంటాడు. వాడితో పాటు నా ఫ్రెండ్సందరికీ డిన్నర్ పార్టీ ఏర్పాటు చేసి, నీ ప్రోగ్రామ్స్ పెట్టాలి! నీలాంటి భార్య ఉన్నందుకు అందరికీ నామీద ఈర్ష్య నంగతెలా ఉన్నా, ప్రత్యేకించి మురళీధర్ వాడిపోయిన ముఖం చూస్తేనే నాకు సంతృప్తి!"

స్రవంతిలో అంతవరకూ ఉప్పొంగుతూన్న కళాజ్వాలమీద ఇన్ని నీళ్ళు చిలకరించినట్లయింది. ఇతని ఫ్రెండ్ భార్య హస్తకళలకన్నా తనలోని కళలే పైచేయిగా అందరిలోనూ చాటడముందే...అదే కళకు తీరని అవమానం! కళంకం! సహించరానిది! కళను స్వార్థాలకు వినియోగించుకోవడం కళాపిపాసులు క్షమించలేరు.

అలా స్రవంతిలో చెలరేగుతున్న కళాపరమైన ధర్మమీమాంస చైతన్య దృష్టికి రాకపోగా అతని ధోరణిలో అతనున్నాడు.

—వి. ఎమ్. ఎస్. స్వాతి

సాయంత్రం నారాయణరావు గారొచ్చేక కళ్ళనీళ్ళు పెట్టుకుని జరిగిందంతా చెప్పేరావిడ.

"పిచ్చిదానా! మనుమల తీరే అంత! ఏడిస్తే ఏం లాభం? ఊరికి కొన్త దూరంగా హౌసింగ్‌బోర్డు కాలనీలో ఇల్లొకటి ఉంది. కాంతారావు అని నాకు తెలిసినతనే, ఏదో హాస్పటల్‌లో కాంపౌండర్‌గా పనిచేస్తున్నాడు-అతనిదీ ఆ ఇల్లు. అడిగి చూస్తాను. దొరికితే ఇల్లు ఖాళీ చేసేసి పోదాం. అక్కడికి వెళితే ఇంటిచుట్టూ కోలెడంత ఖాళీ జాగా ఉంటుంది. నీ మోజు తీరుతుంది-అన్నింటికన్నా చెప్పేదేమిటంటే ఇంటి ఓనరు మనకి చాలా దూరంలో ఉంటాడు. ఇలాంటి బాధలుండవు!" అనటూ నముదాయించేరు. కళ్ళు తుడుచుకున్నారావిడ.

కాంతారావు అడ్వాన్స్ తీసుకున్నాడు. రాజమ్మ అడ్వాన్స్ తిరిగి ఇచ్చేసింది.

* * *

ఊరికి దూరంగా ఉందన్న మాటొక్కటే గాని, ఇల్లు మాత్రం ఎంతో బాగుంది ఆ కాలనీలో. ముఖ్యంగా కామేశ్వరమ్మ గారికి చాలా నచ్చింది. బహుశా, ఖాళీజాగా ఎక్కువగా ఉండడం వల్లే కావచ్చు! ఇక చెప్పేదేముంది? ఇనుమడించిన ఉత్సాహంతో మళ్ళీ మొక్కలేయడం ప్రారంభించారు.

ఆవిడ అదృష్టం! అగ్రికల్చర్ డిపార్టుమెంటు వాళ్ళు జంటనగరాల్లో ఇలాంటి మారుమూల కాలనీలకు తమ ఉద్యోగులను పంపి-పెరటి తోటల పెంపకంలో గృహిణులకు తగిన సలహాలనిచ్చి, ఎరువులు, విత్తనాలు ఇంటికొచ్చి ఇచ్చే ఏర్పాటు చేశారు. మంటలకి వాయువు తోడైనట్లయింది. ఆవిడ పెట్టే ఖర్చు గురించి అడిగే వాళ్ళెవరూ లేరు ఆ ఇంట్లో.

పూలమొక్కలు కనులవిందుగా పూశాయి. ఆనప, దొండ, పొట్లపాదులు-ఎరువులు పడ్డంతో దిష్టి తగిలేలా కాశాయి. పెరడంతా చూసి మహదానంద పడిపోయారా భార్యాభర్తలు. "మొదటి కావు మన కడుపులో పడితే ఏం లాభం? ఎవరికైనా ఇస్తే పుణ్యం, పురుషార్థమూ!" అన్నారావిడ భర్తతో.

"ఆ వేసుకున్న ప్లానేదో డైరెక్టుగా చెపితేగాని నాలాంటి మొద్దుకి అర్థమై చావదు" అన్నారు ఆయన నవ్వుతూ.

"అబ్బే! రేపు మీ రాఫీసుకి వెళ్ళేటప్పుడు ఓ గోనెసంచిలో పెట్టి ఆనప, పొట్ల, దొండకాయలు, మరో ప్లాస్టిక్ బేగ్‌లో పువ్వులు పెట్టి ఇస్తాను. కాంతారావు గారికీ, ఆయన భార్య విమలమ్మకీ నేనిచ్చానని చెప్పి ఇవ్వండి!" అన్నారు. "చిత్తం నీ మాటెప్పుడైనా నేను కాదన్నానా?" అన్నార సరదాగా నారాయణరావుగారు. అన్నట్లే మర్నాడు సెకిలుకి తగిలించుకొని వె ఇంటివాళ్ళకి ఇచ్చివచ్చారు.

* * *

మూడో రోజున కాంతారావు, విమల వాళ్ళింటికి వచ్చి ఇల్లంతా పరీక్షించేరు.

"ఇంటినిండా మొక్కలేసేసి భూమి నె అంతా తీసేస్తున్నారు" అని విమ గొణిగింది, కామేశ్వరమ్మ గారికి విన్పించేట్లు మాటకు నొచ్చుకుంటూ తను అగ్రికల్చరల్ ఆ నుంచి తెప్పించి వేసిన ఎరువుల వివర

ఆవిడ చె ప్పుకొచ్చేరు విమలమ్మకి. మొహం చిట్లించే వి దవన్నీ విమలమ్మ. ఇంట్లోకి వచ్చేక "విమలా! నీ ఐరన్ సేఫ్ ఏ గదిలో పెట్టుకుంట వు? ముందు గదిలోనా, ఈ హాలులోనా!" అని అడిగేడు కాంతారావు భార్యని. వాళ్ళ మాట లు ఏమీ అర్థం కాకపోయినా, వాళ్ళేదో ప్లానేసుకొని వచ్చేరన్న సంగతి మాత్రం కామేశ్వరవ మ్మగారు పసిగట్టేరు. నీరజ ఈ పార్వంతా మౌనంగా చూడసాగింది.

"పిచిక లు బావున్నాయి. అరుస్తాయా?" అన్నాడు కాంతారావు గోడమీంద పిచికలున్న పెయింటి ంగ్‌ను చూస్తూ. ఆ తరువాత అలాంటివే ఏవో గాలుగైదు జడ్డి కబుర్లాడాడు. ఏదో మాట్లాడా లి గనుక. టిఫినూ, కాఫీ సేవించాక బ్రేవ్ మని తే నుస్తూ "చూడమ్మ నీరజా! మా విమలకి ఇక్కడికి దగ్గరున్న గవర్నమెంటు స్కూలుకి ట్రాన్స్ఫ రైంది. నాక్కూడా. ఇక్కడికి నేను పనిచే సే హాస్పటల్ దగ్గర కనుక మేము ఈ ఇంట్లో వచ్చేద్దామనుకుంటున్నాం. ఓ నెల రోజుల టైమిస్తున్నాము. ఈ లోపల వేరే ఏదైనా ఇల్లు.. పెద్ద వారు! మీ అమ్మగారి మొహం చూస్తే ఈ మాటెలా చెప్పాలో తోచలేదు. నువ్వు మీ నాన్న గారికి పరిస్థితి చెప్పి..."

వ క్కగది లోంచీ కాంతారావు మాటలు వింట న్న కామేశ్వరమ్మగారికి కాళ్ళ కింద భూమి క్రుం గిపోతున్నట్లనిపించింది. గుడ్ల నీరు కుక్కకుంటూ. భర్త ఆఫీసు నుంచీ ఎప్పుడొస్తారా అని ఎదురు చూడసాగారు. ఆయన రానే వచ్చారు.

"కాఫీ, టిఫినూ బాగా మింగి, చావు కబురు చల్లగా చెప్పేరిద్దరూ" అంది అక్కసుగా నీరజ.

"వాళ్ళననేం లాభమమ్మా? మీ అమ్మని అనాలి. కూరికూర్చుని వాళ్ళకి పూలూ, కూరగాయలూ పంపించి, కోరి కొరివితో తల గోక్కుంది. వాటిని చూడగానే ఇంటివాళ్ళు గనక కళ్ళు పుట్టడం సహజమేగా!" అన్నారు నారాయణరావుగారు.

"మీరు కూడా నన్నే తప్పుపట్టండి, అనువుగా దొరికేను కద!" అంటూ కళ్ళు తుడుచుకున్నారావిడ.

"అది కాదు కాముడూ! ఇది మంచికి కాలం కాదు. అయ్యో పాపం! అంటే ఆరు నెలల పాపం చుట్టుకుంటుంది దయ్యమై. అందుకని అన్నాను. నీ సంగతి నాకు కొత్తా? చిన్నారేళ్ళ ప్రాయం నుంచీ చూస్తున్నాను. నీ అమాయకత్వాన్ని భరిస్తున్నాను" అన్నారు ఓదార్పుగా.

ఆవిడ మాట్లాడకుండా ఇంట్లోకి వెళ్ళిపోయారు. ఆవిడ కోపం చూసి తండ్రీ కూతుళ్ళు బాధగా నవ్వుకున్నారు.

ఇల్లు ఖాళీ చేసేస్తూ మొక్కలను చూసి బావురుమన్నా రావిడ. తల్లిపిచ్చి చూసి నీరజ విసుక్కుంది. కానీ, నారాయణరావుగారు ధైర్యం చెప్తున్నట్లుగా భార్య భుజం మీద చెయ్యివేశారు.

* * *

తప్పటడుగులు వేసిన పిల్లడు పడతాడు. ఏడుస్తాడు. కాస్సేపట్లో తగిలిన దెబ్బ గురించి మరచిపోయి, మళ్ళీ లేచి నిలబడి, అడుగు లేయడం కొనసాగిస్తాడు. కామేశ్వరమ్మ గారి తత్త్వం కూడా అచ్చం అంతే!

పట్టు వదలని విక్రమార్కుళ్ళా ఈ ఇంట్లో ఉన్న ఖాళీ జాగాలో కూడా మొక్కలేశారు. కామేశ్వరమ్మ